జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

ఆదివారం 24 మే 2026 ◆ పేజీలు : 6





## ప్రకృతి వ్యవసాయం పై రైతులు మొగ్గు చూపాలి

- జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక



నారాయణపేట ప్రతినిధి మే 23 (ప్రజా జ్యోతి) రైతులు ఒకే రకమైన వరి, పత్తి పంటలు సాగు చేయకుండా కూరగాయలు, ఆయిల్ ఫామ్ తోటలు, పండ్ల తోటల సాగుపై మొగ్గు చూపాలని, అలాగే ప్రకృతి వ్యవసాయం చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక సూచించారు. శనివారం మక్తల్ మండలం లోని జక్లేర్ గ్రామ సమీపంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో గ్రామ భారతి సత్య దర్శనం సహకారంతో ప్రకృతి వ్యవసాయం పై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి

మిగతా 2 లో...





# ధాన్యం నాణ్యత పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి
- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ : మే 23 (ప్రజా జ్యోతి) రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు.శనివారం తాడూరు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ రైస్ మిల్లును, మేడిపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సందర్శించి వరి ధాన్యం నిల్వ, సామర్థ్యం,కొనుగోలు ప్రక్రియలను పరిశీలించి రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎలా నిల్వ చేస్తున్నారో,గిడ్డంగుల సామర్థ్యం ఎంత ఉందో,ధాన్యం నాణ్యత పరిరక్షణకు చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.మిల్లు సామర్థ్యం 8000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం అందించడం జరుగుతుందని,ప్రతిరోజు సీఎంఆర్ రైస్ మూడు ఏసీకేలు ప్రభుత్వానికి అందించాల్సి ఉంటుందని సివిల్ సప్లై అధికారి జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడు తూ రైతులు పండించిన ప్రతి గింజకు సరైన విలువ దక్కేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి

మిగతా 2 లో...

## మార్కెట్ వాల్యూ అప్డేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి



రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు

మార్కెట్ వాల్యూ అప్డేషన్ వేగవంతంగా పూర్తి చేస్తాం

- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ : మే 23 (ప్రజా జ్యోతి) చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ మరియు రెవెన్యూ శాఖ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మార్కెట్ వాల్యూ అప్డేషన్ పై శనివారం సమీక్ష నిర్వహించారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అమరేందర్ తో కలిసి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్ వాల్యూ అప్డేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని భూభారతి ఐజీఆర్ఎస్ పోర్టల్లో

మిగతా 2 లో...

## జనగణనపై అవగాహనకు ప్రచార రథం ప్రారంభం



మహబూబ్‌నగర్, మే 23 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జనగణనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణన అన్ని రకాల అభివృద్ధికి ముఖ్యమని

మిగతా 2 లో...

## నిద్రావస్థలో నీటిపారుదల శాఖ–మేల్కొకపోతే చర్యలు తప్పవు

- రైతుల నష్టపరిహారం అంశంపై అధికారులతో సమీక్ష
- సాగునీటి పనుల్లో నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే



వనపర్తి, మే 23 (ప్రజాజ్యోతి): వనపర్తి నియోజకవర్గంలో నీటిపారుదల శాఖ అధికారులు నిద్రావస్థ నుంచి మేల్కొనకపోతే కఠిన చర్యలు తప్పవని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హెచ్చరించారు. శనివారం జిల్లా కేంద్రంలోని నీటిపారుదల శాఖ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కెనాల్లు ఏర్పాటు, పూడికతీత పనులు, భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం, ఫీడర్ ఛానల్స్, రిజర్వాయర్ల అభివృద్ధి, ఆయకట్టుకు నీటి పారుదల, రెగ్యులేటర్ల పునరుద్ధరణ, పెద్దమందడి–బుద్దారం కెనాల్ల బలోపేతం, చెక్‌డ్యాములు, లింక్ కెనాల్ల నిర్మాణం తదితర అంశాలపై ఎమ్మెల్యే అధికారులతో సమీక్షించారు. నల్లచెరువు నుంచి అమ్మచెరువు వరకు ఫీడర్ ఛానల్, మర్రికుంట నుంచి అమ్మచెరువు వరకు కాలువ నిర్మాణంపై ప్రత్యేకంగా చర్చించారు. వేసవికాలంలో చేపట్టాల్సిన పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించబోమని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రజలకు, రైతులకు ఉపయోగపడే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఘనపసముద్రం రిజర్వాయర్ నిర్మాణ పనులు, పెబ్బేరు మినీ ట్యాంక్‌బండ్, భూసేకరణ నష్టపరిహారం, చిట్యాల–తాడిపత్రి ఫీడర్ ఛానల్ బలోపేతం, పూసల చెరువు,

మిగతా 2 లో...

# ధాన్యం నాణ్యత పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి





(మొదటి పేజీ తరువాయి...)
పనిచేస్తోందని రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కొనుగోలు చేసి,తేమ శాతం,నాణ్యత ప్రమాణాలు పరిశీలించి పారదర్శకంగా నమోదు చేయాలని రైతులు ధాన్యం అమ్మకానికి వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తాగు నీరు, నీడ,కూర్చునే సదుపాయాలు కల్పించాలన్నారు. రైస్ మిల్లులో నిల్వ ఉంచిన వరి ధాన్యం రాశులను పరిశీలించిన కలెక్టర్, ధాన్యం తడవకుండా మరియు నాణ్యత దెబ్బతినకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిల్వ గిడ్డంగుల పరిశుభ్రత,రక్షణ చర్యలు,రవాణా సౌకర్యాలపై కూడా సమీక్ష నిర్వహించారు.రైతుల ధాన్యాన్ని వేగంగా మిల్లింగ్ ప్రక్రియకు పంపించేలా చర్యలు తీసుకోవాలని మిల్లర్లకు సూచించారు. రైతులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ సమస్యలను తెలుసుకుని,ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు చోటుచేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని,రైతులు కూడా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రెవిన్యూ అమరేందర్,సివిల్ సప్లై అధికారి నరసింహారావు డీఎం సివిల్ సప్లై రాజేందర్,వ్యవసాయ శాఖ అధికారులు,పౌర సరఫరాల శాఖ సిబ్బంది, రైస్ మిల్ నిర్వాహకులు మరియు రైతులు ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పై రైతులు మొగ్గు చూపాలి






(మొదటి పేజీ తరువాయి...)
కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో చాలా మంది రైతులు ప్రకృతి వ్యవసాయం పై ఆసక్తి చూపుతున్నారని, ఇది శుభ సూచకం అన్నారు. ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక స్కీమ్ ప్రవేశ పెట్టిందన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ప్రభుత్వ పరంగా సహకరిస్తాం అని ఆమె చెప్పారు. మార్కెటింగ్ చాలా ముఖ్యమని, బ్లాక్, బ్రౌన్ రైస్ ప్రొడక్షన్, ఆర్గానిక్ ఫామ్ లను సింగిల్ బ్రాండ్ మీద తీసుకు వెళ్ళేందుకు అందరి సహకారం అవసరం అన్నారు. అలాగే ఎఫ్. పీ. ఓ, ఎస్ హెచ్ జీల ద్వారా మార్కెటింగ్ లింక్ అవసరమని తెలిపారు. ఆర్గానిక్ ట్యాగ్ తో విక్రయించడానికి పెద్ద పెద్ద మార్కెట్ల లింక్ ఉండాలన్నారు. ప్రకృతి వ్యవసాయ శిక్షణ కేంద్రం ఏర్పాటు కు, ఫౌండేషన్ సభ్యులు అడిగిన వాటికి ప్రభుత్వ పరంగా తన వంతు సహకారం ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య వైద్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, ఉద్యాన శాఖ అధికారి సాయి బాబా, ఫౌండేషన్ సభ్యులు సత్య నారాయణ, రైతులు పాల్గొన్నారు.

## జనగణనపై అవగాహనకు ప్రచార రథం ప్రారంభం




(మొదటి పేజీ తరువాయి...)
తెలిపారు. జనగణన కోసం ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సరైన, పూర్తి సమాచారం ఇచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 2027 జనగణనలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ నెల 11 నుంచి ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి జనాభా వివరాల సేకరణ ప్రారంభించారని చెప్పారు. జనాభా వివరాల సేకరణ కేవలం జనాభా లెక్కల కోసం మాత్రమేనని, ప్రతి కుటుంబం తమ కుటుంబ వివరాలు, ఇంటి వివరాలను సమర్పించాలని కలెక్టర్ సూచించారు. జనగణనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ ప్రచార రథం జిల్లాలోని అన్ని మండలాల్లో పర్యటిస్తుందని తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ జనగణన కార్యక్రమానికి సహకరించాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రామిరెడ్డి, సీపీఓ రవీందర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిద్రావస్థలో నీటిపారుదల శాఖ–మేల్కొకపోతే చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి...)
గొల్లపల్లి, పోల్కేపహాడ్, కాశీనగర్ రిజర్వాయర్ల అభివృద్ధి అంశాలపై కూడా చర్చించారు. తల్పునూర్ గ్రామానికి చెందిన రెండు వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే ఘనపసముద్రం చెక్‌డ్యామ్ ఫీడర్ ఛానల్ పునరుద్ధరణ, రంగసముద్రం అలుగు బలోపేతం, మామిడివాడ రిజర్వాయర్ విస్తరణ, భీమా–15 ప్యాకేజీ విస్తరణ, కాన్ చెరువుకు నీటి సరఫరా, గట్ల కానాపురం–గొల్లపల్లి–ఏదుట్ల లింక్ కెనాల్ల ఏర్పాటుపై ఎమ్మెల్యే సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మార్కెట్ వాల్యూ అప్డేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)
ఫామ్ 1,2,3,4 లకు సంబంధించిన అప్డేషన్ ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని జీవో నెంబర్ 44 ప్రకారం జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు కమిటీల ఏర్పాటు చేసి మార్కెట్ వాల్యూ సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని భూ లావాదేవీలు, రిజిస్ట్రేషన్ వ్యవస్థలో పారదర్శకత పెంపుతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ మార్గదర్శకాలకనుగుణంగా జిల్లాలోని గ్రామాలు పట్టణాల్లో మార్కెట్ వేల్యూ అప్లికేషన్ ను వేగవంతంగా పూర్తి చేయడం జరుగుతుందని, జిల్లాలో భూ భారతి దరఖాస్తుల పరిశీలన నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. సమావేశంలో ఆర్డీవోలు తాహసిల్దార్లు,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## జనగణన–2027 ఇండ్ల గణన వేగవంతం చేయాలి

- జూన్ 9లోగా ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం




**వనపర్తి, మే 23 (ప్రజాజ్యోతి):** జనగణన–2027లో భాగంగా జిల్లాలో ఒక్క ఇంటిని కూడా మిస్ చేయకుండా ఇండ్ల గణన ప్రక్రియను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సెన్సస్–2027 ఇండ్ల గణనపై ఛార్జ్ అధికారులు, అదనపు ఛార్జ్ అధికారులు, సూపర్‌వైజర్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఛార్జ్ అధికారులు ఎన్యుమరేటర్లతో సమన్వయం చేసుకుంటూ ఇండ్ల గణన ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, సర్వేలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇండ్ల గణనలో ఒక్క ఇల్లు కూడా మిస్ కాకుండా పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించాలని, ఇండ్ల గణన ఆపరేషన్‌ను జూన్ 9వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. సెన్సస్ ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత కీలకమైన కార్యక్రమమని, అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, సైన్స్ అధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి:టాస్క్‌ఫోర్స్ డీఎస్పీ వెంకటేశ్వర్లు





**గద్వాల మే 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):**వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని టాస్క్‌ఫోర్స్ డీఎస్పీ వెంకటేశ్వర్లు సూచించారు.శనివారం హైదరాబాద్ నుంచి వచ్చిన టాస్క్‌ఫోర్స్ అధికారులు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులతో కలిసి గద్వాల మండలం చెనుగోనుపల్లి,నది అగ్రహారం,వెంకంపేట,అనంతపురం,అలాగే ఎర్రవల్లి మండలం కొండేరు, తిమ్మాపురం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,వర్షాలు పడే సూచనలు ఉన్నందున ఆరబెట్టిన ధాన్యంలోని తేమ శాతాన్ని పరిశీలించి వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని కేంద్రాల ఇన్‌చార్జీలకు ఆదేశించారు.రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా ఓపీఎంఎస్ వివరాలను ఆన్‌లైన్‌లో త్వరితగతిన నమోదు చేయాలని సూచించారు.అలాగే గోనె సంచుల కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.ఈ పర్యటనలో టాస్క్‌ఫోర్స్ సీఐ పందరి,ఎస్ఐ వెంకటేశ్వర్లు,సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంరావు



**మల్దకల్ మే 23(ప్రజా జ్యోతి ):**జోగుళాంబ గద్వాల జిల్లా మల్దకల్ కేంద్రంలో శనివారం బీజేపీ మండల అధ్యక్షుడు బి.తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు.రైతుల మొక్కజొన్న, వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి,గోదాములకు తరలించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంరావు మాట్లాడుతూ,రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు పిలుపుమేరకు రైతుల సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు.రాష్ట్రంలోని కొనుగోలు కేంద్రాల్లో గత 50 రోజులుగా రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు తీసుకొస్తున్నప్పటికీ ప్రభుత్వం సరైన విధంగా కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు.గోనె సంచుల కొరత,లారీల లభ్యత లేకపోవడంతో కొనుగోలు చేసిన ధాన్యాన్ని కూడా కేంద్రాల వద్దే 20 రోజులకు పైగా నిల్వ ఉంచుతున్నారని విమర్శించారు.ఎండలు,వర్షాల కారణంగా ధాన్యం తడిసి నష్టపోతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు చేసినప్పటికీ రైతుల ఖాతాల్లో డబ్బులు నెలల తరబడి జమ కావడం లేదని,పంటల కోసం అప్పులు చేసిన రైతులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయాలని,లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు పాల్వాయి రాముడు,జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి,జిల్లా కౌన్సిలర్ నెంబర్ రెడ్డప్ప,దామ వెంకటేష్,తిమ్మప్ప,అయ్యన్న,కిషోర్,చంటి,గోకారి, టైలర్ లక్ష్మీనారాయణ,తాయన్న,ఈరన్న గౌడ్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో సబ్ సెంటర్ భవనం

- పట్టించుకోని జిల్లా విద్యాధికారులు






**నారాయణపేట ప్రతినిధి మే 23 (ప్రజా జ్యోతి)** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలోని ప్రాథమిక కేంద్రానికి సంబంధించిన సబ్ సెంటర్ ప్రమాదకరంగా మారిన దృశ్యం ,పూర్తిగా స్లాబ్ ఎప్పుడు కూలిపోతుందో అనే రకంగా తయారైన పరిస్థితి ఎన్నిసార్లు జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యేకు జిల్లా వైద్యాధికారులకు విన్నవించిన పట్టించుకునే వారే కరవయ్యారు, ప్రతి సోమవారం బుధవారం బాలింతలకు నిర్వహించే వ్యాక్సినేషన్ టైంలో విద్యుత్ షాక్ రావడంతో భవనంలో ఉన్న విద్యుత్ కనెక్షన్ కూడా తొలగించడంతో పూర్తిస్థాయిలో వ్యాక్సినేషన్ చేయడానికి అక్కడ ఆశ వర్కర్లు ఇబ్బంది పడుతున్నారు , భవనం ఎప్పుడు కూలిపోతుందో ఏమో అనే భయభ్రాంతులతో వాక్సినేషన్ చేస్తున్నారు, ఎన్నిసార్లు జిల్లా ఉన్నత అధికారులకు విన్నవించిన లాభం లేని పరిస్థితి ఉందని ఆశ వర్కర్లు వారి బాధను తెలియజేస్తున్నారు, వచ్చేది వర్షాకాలం కాబట్టి ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు కలెక్టర్ స్పందించి నూతన సబ్ సెంటర్ భవనాన్ని నిర్మించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## 31 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్ ప్రియాంక






**నారాయణపేట ప్రతినిధి మే 23 (ప్రజా జ్యోతి)**

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నారాయణపేట జిల్లాకు చెందిన 31 మంది యువతీ యువకులకు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు.99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, యువజన & క్రీడా వారోత్సవాలను పురస్కరించుకొని 6వ రోజున జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 1వ తేదీన మహబూబ్ నగర్ వేదికగా జరిగిన మెగా జాబ్ మేళాలో వివిధ ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలకు ఎంపికైన నారాయణపేట జిల్లా అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆర్డర్ కాపీలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ....యువతలోని ప్రతిభను గుర్తించి, వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తున్నాయని తెలిపారు. తగిన అర్హత, నైపుణ్యాలు కలిగిన స్థానిక యువతీ యువకులకు రాబోయే రోజుల్లో జిల్లా యంత్రాంగం సహాయం చేయడానికి సిద్ధంగా ఉంది అని పేర్కొన్నారు. జీవితంలో అనుకున్నది సాధించడానికి పట్టుదలతో కృషి చేయాలన్నారు. 20 ఏళ్ల తర్వాత మనం ఎలా ఉండాలని అనుకుంటామో అందుకోసం ఈ రోజు మనం ఏం చేయాలో తెలుసుకోవాలని సూచించారు. ఉద్యోగం చిన్నదా... పెద్దదా అని కాకుండా ఇష్టంతో పని చేయాలని అప్పుడే అనుకున్నది సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన & క్రీడల అధికారి వెంకటేశ్ శెట్టి .పి.ఆర్. ఓ.రషీద్, ఉద్యోగాలు సాధించిన యువత తదితరులు పాల్గొన్నారు.

## అక్రెడిటేషన్ కార్డుల పంపిణీ



**మహబూబ్‌నగర్, మే 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )** జిల్లాలో తొలి విడతగా మంజూరైన మీడియా అక్రెడిటేషన్ కార్డులను శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జర్నలిస్టులకు పంపిణీ చేశారు. జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ ఖుష్బూ గుప్తా చేతుల మీదుగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు కార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీపీఆర్వో శ్రీనివాస్, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా బ్యూరో ప్రతినిధులు, స్టాఫర్లు, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## జెండా పండుగ నిర్వహణకు అనుమతి కోరుతూ వినతిపత్రం



**మహబూబ్‌నగర్, మే 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )** టీఆర్ఎస్ తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిర్వహించనున్న జెండా పండుగ కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి కు నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ నెల 20 నుంచి జూన్ 20 వరకు నిర్వహించనున్న జెండా కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ 60వ డివిజన్‌లో జెండా నిర్మాణానికి స్థల పరిశీలన చేసి అనుమతులు మంజూరు చేయాలని వారు కోరారు. శనివారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఈ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర వైద్య విభాగం కన్వీనర్ డాక్టర్ వెంకట రామమూర్తి, జిల్లా ఇంచార్జ్ మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్, మహబూబ్‌నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ నందెల్లి ప్రభాకర్, అసెంబ్లీ అబ్జర్వర్ సౌజన్య రెడ్డి, పాలమూరు వసుంధర, కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మే 25 నుంచి మహిళా సంక్షేమ వారోత్సవాలు



**మహబూబ్‌నగర్, మే 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మే 25 నుంచి 30 వరకు నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారోత్సవాలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, మే 25న గ్రామ పంచాయతీ స్థాయిలో జరిగే గ్రామ సంఘాల సమావేశాలకు సర్పంచులు, స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు తదితర ప్రజాప్రతినిధులను ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల వద్ద పోషకాహార స్టాళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మే 26న సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించి గ్రామ స్థాయి స్వయం సహాయక సంఘాల సభ్యులను సన్మానించాలని తెలిపారు. వికలాంగులు, వృద్ధ మహిళలు, కిశోర బాలికల కోసం ప్రత్యేక సంఘాలను నమోదు చేయాలని సూచించారు. కిశోర బాలికల సంఘాలకు బ్యాంకు ఖాతాల ప్రారంభంలో బ్యాంకు అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. అదే రోజు "స్నేహా చిల్డ్రన్స్ పార్లమెంట్" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా, మండల సమాఖ్యల కోసం రుణ మేళాలు నిర్వహించి బ్యాంకు లింకేజీలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. మే 28న కొత్త గ్రామ సంఘ భవనాలు, ఆహార ధాన్య నిల్వ భవనాలకు శంకుస్థాపనలు చేసి, పూర్తయిన భవనాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. భూత్పూర్, చిన్నచింతకుంట, దేవరకద్ర, మహబూబ్‌నగర్ మండలాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మిగిలిన సభ్యులకు చీరల పంపిణీతో పాటు మహిళా సమాఖ్యలకు కేటాయించిన కొత్త బస్సులను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.మే 29న హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో మహిళా వ్యాపారవేత్తల కోసం ఇంక్యుబేటర్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 30న అంగన్‌వాడీ పాఠశాలల్లో నమోదు కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. మహిళా సంక్షేమ వారోత్సవాల్లో ఆరోగ్య, విద్య, సంక్షేమ, సెర్ప్, ఏపీఎంలు తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.అనంతరం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "జల్ సంచయ్ జల్ భాగీదారి" కార్యక్రమంపై కూడా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పెర్కొలేషన్ ట్యాంకులు, మ్యాజిక్ సోక్ పిట్స్, కమ్యూనిటీ సోక్ పిట్స్, ఫిల్టర్ ఛానెల్స్ వంటి నీటి సంరక్షణ నిర్మాణాలకు సంబంధించిన ఫోటోలు, వివరాలను మే 31లోగా జే ఎస్ జే బీ యాప్‌లో అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. గత రెండేళ్లలో చేపట్టిన నీటి సంరక్షణ నిర్మాణాలను అటవీ, వ్యవసాయ, భూగర్భ జలాలు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, సాగునీటి, ఉద్యానవన, మిషన్ భగీరథ తదితర శాఖలు గుర్తించి జే ఎస్ జే బీ 2.0 యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ వివరాల ఆధారంగా ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలకు రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు కేంద్ర ప్రభుత్వం ప్రదానం చేస్తుందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డీఆర్డీవో నరసింహులు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి..!!

- 25 శాతం ఉచిత విద్య కోసం విద్యార్థి సంఘాలు ఐక్యంగా పోరాడాలి..
- తెలంగాణ ప్రభుత్వం విద్యా హక్కు చట్టం అమలులో పూర్తిగా విఫలమైంది
- కేంద్ర ప్రభుత్వ న్యాయవాది, బీజేపీ నాయకుడు రఘువీర్ యాదవ్ డిమాండ్



**నారాయణపేట ప్రతినిధి మే 23 (ప్రజా జ్యోతి)** దేశవ్యాప్తంగా విద్యా హక్కు చట్టం అమలులోకి వచ్చి ఇన్నేళ్లవుతున్నా, తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్ల కేటాయింపు నిబంధనను అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది, భారతీయ జనతా పార్టీ నాయకుడు రఘువీర్ యాదవ్ తీవ్రంగా ధ్వజమెత్తారు. శనివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థల గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

### »» చట్టం అమలులో ప్రభుత్వాల నిర్లక్ష్యం:

విద్యాహక్కు బిల్లును కేంద్ర ప్రభుత్వం చట్టంగా మార్చి 2010 ఏప్రిల్ 1 నుండి దేశవ్యాప్తంగా అమలులోకి తెచ్చిందని రఘువీర్ యాదవ్ గుర్తుచేశారు. ఈ చట్టం ప్రకారం 6 నుండి 14 సంవత్సరాల లోపు ఉన్న బాలబాలికలందరికీ (1వ తరగతి నుండి 8వ తరగతి వరకు) నిర్బంధ ప్రాథమిక విద్యను ఉచితంగా అందించాల్సి ఉందన్నారు. ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో కూడా 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు ఉచితంగా కేటాయించాలని చట్టం చెబుతున్నా, రాష్ట్రంలో దాని ఊసే ఎత్తకపోవడం దారుణమన్నారు. గత 15 ఏళ్లుగా రాష్ట్రంలో లక్షలాది మంది పేద విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

### »» ఆర్థిక భారం తప్పించుకోవడానికేనా?

ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం మంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యనందిస్తే, ఆ ఫీజుల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే సదరు పాఠశాలలకు రీఇంబర్స్ చేయాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ నిధులు చెల్లించాల్సి వస్తుందనే సాకుతోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని ఇక్కడ అమలు చేయకుండా నిర్లిప్తంగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం కానీ, నేటి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కానీ విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెడుతున్నాయని విమర్శించారు. అమలు కాని ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ కాలయాపన చేస్తోందే తప్ప, చట్టబద్ధంగా విద్యార్థులకు రావాల్సిన హక్కులను కల్పించడం లేదన్నారు.

### »» జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి:

రాబోయే 2026-27 విద్యా సంవత్సరం (జూన్) నుండి అయినా ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్ల భర్తీ ప్రక్రియను ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రఘువీర్ యాదవ్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా నారాయణపేట జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల యూనియన్ల పేరిట సాగుతున్న నిలువు దోపిడీని అరికట్టాలని జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. కొన్ని విద్యాసంస్థలు స్వచ్ఛందంగా తక్కువ ఫీజులతో విద్యాదానం చేస్తుంటే, యూనియన్ల పేరుతో వారిని వేధించడం దుర్మార్గమని, దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారి (డి ఈ ఓ) ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

### »» ఐక్య పోరాటానికి పిలుపు:

నిబంధనలు పాటించని, విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులను ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలోని పేద విద్యార్థులకు న్యాయం జరగాలనే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీతో పాటు జిల్లాలోని అన్ని విద్యా, విద్యార్థి సంఘాలు ఏకమై ఐక్యంగా ఆందోళనలు చేపట్టాలని, ఈ పోరాటానికి అందరూ సిద్ధం కావాలని రఘువీర్ యాదవ్ పిలుపునిచ్చారు.

## పిల్లల భద్రత వారి తల్లిదండ్రులదే

**నారాయణపేట ప్రతినిధి మే 23 (ప్రజాజ్యోతి)** దామరగిద్ద మండలం మద్దెలవీడు గ్రామంలో జాగృతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సురక్షిత బచ్పన్ సురక్షిత బహుశా అనే నినాదంతో ఈ సంస్థ పని చేస్తుంది. ప్రతి బిడ్డకు భయం లేని బాల్యం ఇవ్వడమే ఈ సంస్థ ముఖ్య ఉద్దేశం ఆకలి లేని బాల్యం హింసలేని బాల్యం బాలకార్మిక వ్యవస్థ లేని బాల్యం మంచి విద్య ఆరోగ్యం తెలుసుకునే అవగాహన కల్పించడం లో జాగృతి సంస్థ ముందుంటుందని తెలిపారు.

### »» డిజిటల్ భద్రత

వేసవి సెలవులలో చాలామంది పిల్లలు తమ తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లతో ఆన్లైన్ గేమ్ ఆడటం వాటితో వారి యొక్క తల్లిదండ్రు విలువైన సమాచారం ఇతరులకు చేరవేర్చడంలో ఈ ఆన్లైన్ గేమ్ ద్వారా సైబర్ నేరాలు సమాచారాన్ని సేకరిస్తుంటారు. కావున పిల్లలకు ఇంటర్నెట్ మొబైల్ కాకుండా ఆటలు ఆడించడం శ్రేయస్కరం కావున ప్రతి పిల్లవాని బాధ్యత వారి తల్లిదండ్రుల అని ఈ సంస్థ ద్వారా వారి యొక్క తల్లిదండ్రులకు అవగాహన కల్పించన వాలంటర్ శాంతకుమారి మరియు ఆశ వర్కర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## ఆరె కటిక సంఘం అధ్యక్షునిగా మండికారి లక్ష్మణ్ జీ



**నాగర్ కర్నూల్ మే 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆరెకటిక సంఘం ఏకాగ్రీవంగా నూతన అధ్యక్షునిగా మండికారి లక్ష్మణ్ జీని ఎన్నుకోవడం జరిగిందని ఆ సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.. శనివారం అచ్చంపేట పట్టణ ఆరె కటికసంఘం ఎన్నికలను స్థానిక ఏకే భవన్ అచ్చంపేటలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ కటిక్ ఫెడరేషన్ కార్యదర్శి మండికారి బాలాజీ పాల్గొన్నారు. ముఖ్య ఎన్నికల అధికారిగా ఉప తహశీల్దార్ మంగళగిరి కృష్ణాజీ వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ వివరాలు ఇలా ఉన్నాయి,అధ్యక్షులుగా మండికారి లక్ష్మణ్ జీ , ఉపాధ్యక్షులుగా మండికారి జాంగీర్ జీ ప్రధాన కార్యదర్శిగా లింగకారి అశోక్ జీ , కోశాధికారిగా లింగకారి హుసేన్ జీలు మరియు యువజన కమిటీ అధ్యక్షులుగా మల్లెకేడి నరేష్, ప్రధాన కార్యదర్శిగా మండికారి శంకర్ జీ , కోశాధికారిగా శివకారి సందీప్ లు ఎంపికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ముఖ్య అతిథులుగా ఆరెకటిక జాతీయ సంఘం నాయకుడు మండికారి బాలాజీ పాల్గొని నూతన కార్యవర్గానికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండికారి బాలాజీ మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులు కుల అభివృద్ధికోసం పాటుపడాలని కోరారు. అన్నిరంగాలలో వెనకబడ్డ జాతి జాగృతికోసం అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో తాలూకా అధ్యక్షుడు లింగకారి బాలాజీ , రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నర్సోజీ , న్యాయవాది మండికారి మణికంఠ , ఉలుకుందకార్ నరేష్‌పిసి, మల్లెకేడి శ్రీనివాస్, లెక్చరర్ ధర్మాజీ, మున్సిపల్ ఉద్యోగులు మల్లెకేడి నరేష్, శ్రీధర్ జీ , మండికారి శివాజీ ,ఉన్నాజీ , మటన్ మార్కెట్ అధ్యక్షుడు లింగకారి ఖాజా , ఛత్రపతి యువజన అధ్యక్షుడు లింగకారి మల్లాజీ , రాజేందర్ , నర్సోజీ , మంగళగిరి ధర్మాజీ ,కర్నెకోట శ్రీనివాసులు , మంగళగిరి మల్లాజీ, మల్లెకేడి రాం గోపాల్ , లింగకారి శంకర్ , ఉలుకుందకార్ శివాజీ , ఉమాశంకర్ , మహేష్‌లు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు యువ గొర్ల కాపరి మృతి



**చిన్నంబావి, మే 23 (ప్రజాజ్యోతి):** చిన్నంబావి మండలంలోని చెల్లెపాడు వెంకటంపల్లి గ్రామ శివారులో రాళ్ళనట్టు దగ్గర శనివారం సాయంత్రం కురిసిన ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం విషాదాన్ని మిగిల్చింది. పిడుగుపాటుకు యువ గొర్ల కాపరి మృతి చెందిన ఘటన వనపర్తి జిల్లాలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్నంబావి మండలం చెల్లెపాడు వెంకటంపల్లి గ్రామానికి చెందిన బెల్లరి నాగార్జున్ (32) శనివారం గ్రామ శివారులో గొర్రెలు మేపేందుకు వెళ్లాడు. ఈ సమయంలో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో పిడుగు పడింది. దీంతో నాగార్జున్ అక్కడికక్కడే మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం.ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నాగార్జున్ మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. సమాచారం అందుకున్న స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు.ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఉపాధి కూలీలకు రోజు కూలి రూ.600 ఇవ్వాలి...



**నారాయణపేట ప్రతినిధి మే 23 (ప్రజాజ్యోతి)** ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఐ పి కె ఎం ఎస్ కూలీలతో కూలీల సమస్యలు పరిష్కరించాలని.. ఈరోజు నారాయణపేట మండలం అప్పిరెడ్డి పల్లి గ్రామం లో ఉపాధి కూలీలకు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని.. భూమిలేని కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలి రైతు భరోసాని ఇవ్వాలి.. పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు ఏప్రిల్ మే 2 నెలలు ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని 50 శాతం అదనంగా కూలి ఇవ్వాలి.. ఉపాధి పని స్థలాలలో కనీస సౌకర్యాలు త్రాగునీరు టెంట్లు వైద్య పరమైన సౌకర్యాలు కల్పించాలి.. ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయిస్తూ 200 రోజులు పని దినాలు కల్పించాలి దినసరి కూలి 600 ఇవ్వాలి.. కూలీలందరికీ జీవిత బీమా కల్పించాలి.. నిత్యవసర సరకుల ధర లన్నింటిని నియంత్రించాలి.. కూలీలందరికీ ఆత్మీయ భరోసా అందించాలి.. జిరామ్ జి పథకాన్ని తొలగించి మహాత్మ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలి.. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి నాట్లు కోతలు కలుపు వివిధ వ్యవసాయ అవసరాలకు ఉపాధి హామీ పథకాలను అమలు చేయాలి ఫోటో క్యాప్సర్ను రద్దు చేయాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ ఉపాధి కూలీలతో ఏఐపీకేఎంఎస్ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడడం జరిగింది.

## దగడపల్లి గ్రామంలో పిడుగు పడి గడ్డివాములు దగ్ధం



**చిన్నంబావి, మే 23 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల పరిధిలోని దగడపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కొమ్మ శంకర్‌కు చెందిన గడ్డివాములపై పిడుగు పడటంతో అవి పూర్తిగా దగ్ధమయ్యాయి.స్థానికులు వెంటనే అప్రమత్తమై మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే గడ్డివాములు మంటల్లో కాలిపోయాయి. ఈ ఘటనలో రైతుకు భారీ ఆస్తి నష్టం వాటిల్లినట్లు సమాచారం.స్థానికులు వెంటనే అప్రమత్తమై మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే గడ్డివాములు మంటల్లో కాలిపోయాయి. గ్రామస్తులు ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా శ్రమించినప్పటికీ మంటలు అదుపులోకి రాలేదని తెలిపారు.

## ఎర్ర శేఖర్ జన్మదిన వేడుకలకు ఆహ్వానం



**జడ్చర్ల, మే 23 ( ప్రజా జ్యోతి )** జడ్చర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు, అభిమానులకు, కార్యకర్తలకు జన్మదిన వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని ఆహ్వానం పలికారు. ప్రజల మనిషిగా, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎర్ర శేఖర్ పుట్టినరోజు వేడుకలను అభిమానులు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జడ్చర్ల కేంద్రంలోని క్లబ్ రోడ్ అయోధ్య నగర్ రోడ్ నెంబర్–4లో గల ఎన్ఎన్ నేచర్ సిటీలో ఉన్న మాజీ ఎమ్మెల్యే స్వగృహంలో ఉదయం 10 గంటలకు కేక్ కటింగ్‌తో వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**జడ్చర్ల, మే 23 ( ప్రజా జ్యోతి )** రాష్ట్ర రోడ్లు & భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కి పుష్పగుచ్ఛం అందజేసిన ఎమ్మెల్యే, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో రహదారులు, భవనాల అభివృద్ధికి మంత్రి తీసుకుంటున్న చర్యలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు.భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో మంత్రి మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలపై మండల స్థాయి శిక్షణ

**జడ్చర్ల, మే 23 ( ప్రజా జ్యోతి )** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు –2026పై మండల స్థాయి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, గ్రామ కార్యదర్శులకు పారిశుధ్య నిర్వహణపై అవగాహన కల్పించారు. మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించిన ఈ శిక్షణలో గ్రామాల్లో చెత్త సేకరణ, తడి–పొడి వ్యర్థాల వేరు చేయడం, పర్యావరణ పరిరక్షణ చర్యలు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే విధానాలపై అధికారులకు వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలను గ్రామ స్థాయిలో కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం కింద ప్రతి గ్రామంలో కనీసం 100 మంది కూలీలకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల అభివృద్ధి, పారిశుధ్యం, సంక్షేమ పథకాల అమలులో సమన్వయంతో పని చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఏపీవోలు, ఎంపీడీవోలు, ఎస్‌బీఎం కోఆర్డినేటర్లు, ఏఈ హౌసింగ్ అధికారులు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ బస్తీ బాట' కరపత్రాల ఆవిష్కరణ



**జడ్చర్ల, మే 23 ( ప్రజా జ్యోతి )** భారతీయ జనతా పార్టీ చేపట్టిన "బీజేపీ బస్తీ బాట" కార్యక్రమానికి సంబంధించిన ప్రచార కరపత్రాలను శనివారం జడ్చర్ల పట్టణంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ రావు మరియు బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతి కిరణ్ హాజరై కరపత్రాలను విడుదల చేశారు. బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ దళిత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ కొంగలి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ, ప్రతి బస్తీకీ చేరవేయడమే "బస్తీ బాట" కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే లక్ష్యంగా బీజేపీ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్తున్నారని పేర్కొన్నారు. విడుదల చేసిన కరపత్రాల్లో పీఎంజీకేఏవై ఉచిత రేషన్ పథకం, పీఎం కిసాన్, ఆయుష్మాన్ భారత్, పీఎం ఆవాస్ యోజన, పీఎం విశ్వకర్మ, ముద్ర యోజన, పీఎంఎస్‌బీవై, పీఎంజేజేబీవై, అటల్ పెన్షన్ యోజన వంటి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను పొందుపరిచినట్లు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ కొంగలి శ్రీకాంత్ మాట్లాడుతూ, సేవాభావంతో బీజేపీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని అన్నారు. "సమాజమే దేవాలయం – ప్రజలే మా బలం" అనే సిద్ధాంతంతో జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి బస్తీలో కేంద్ర పథకాలపై విస్తృత అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్థానిక నాయకులు, ఎస్సీ మోర్చా ప్రతినిధులు, ప్రధాన కార్యదర్శి దాస్ నాగరాజు, సతీష్ కుమార్, బహుజన నాయకులు మాచారం కృష్ణ, పోలేపల్లి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 33 కేవీ లైన్ మరమ్మతుల నేపథ్యంలో విద్యుత్ సరఫరా అంతరాయం

**ప్రజా జ్యోతి, మే 23, గండీడ్** గండీడ్ మండలంలో రేపు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు 33 కేవీ విద్యుత్ లైన్ కింద చెట్లను తొలగించే పనులు నిర్వహించనున్నట్లు మండల ఏఈ శ్రీకాంత్ తెలిపారు. ఈ పనుల కారణంగా సల్కార్పేట్ సబ్‌స్టేషన్ మరియు వెన్నచేడ్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు చెప్పారు.విద్యుత్ లైన్ భద్రతా చర్యలలో భాగంగా ఈ పనులు చేపడుతున్నామని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. పనులు పూర్తయ్యిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని తెలిపారు.

## తూడుకుర్తి పాఠశాల క్రీడాకారులను సన్మానించిన జిల్లా కలెక్టర్



**నాగర్ కర్నూల్ : మే 23 (ప్రజా జ్యోతి)** తుడుకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖో–ఖో బాల బాలికల జట్లను శనివారం జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సన్మానించారు.రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లాలో ఈనెల 18 నుండి 23వ, వరకు వివిధ తీరా అంశాలలో కార్యక్రమాలు నిర్వహించారు.ఆరు రోజుల కార్యక్రమాలలోశనివారం ఐదవరోజు స్పోర్ట్స్ డే సందర్భంగా జిల్లా యువజన క్రీడల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుడుకుర్తిలో నిర్వహిస్తున్న ఖో–ఖో కోచింగ్ సమ్మర్ క్యాంపులో ఈ నెల 21న,DYSO సీతారాం ఆధ్వర్యంలో బాలురకు మరియు బాలికలకు ఖో–ఖో పోటీ నిర్వహించారు. అందులో ప్రథమ బహుమతి సాధించిన బాలికల జట్టుకు మరియు బాలుర జట్టుకు కలెక్టరేట్ సమావేశ భవనంలో కలెక్టర్ మెడల్స్ మరియు ప్రశంసా పత్రంతో సన్మానించారు. సన్మానం పొందిన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘు,ఉపాధ్యాయులు సత్యనారాయణ,అంజయ్య,పాఠశాల బృందం, గ్రామ పెద్దలు క్రీడాభిమానులు తదితరులు అభినందించారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సామ రమేష్ తెలిపారు.

## రౌడీ షీటర్లకు రూరల్ పోలీసుల కౌన్సిలింగ్



**మహబూబ్‌నగర్, మే 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మహబూబ్‌నగర్ అర్బన్, రూరల్ ప్రాంతాల్లో చట్ట విరుద్ధ కార్యకలాపాలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టినట్లు మహబూబ్‌నగర్ రూరల్ పోలీసులు తెలిపారు. పై అధికారుల ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను శుక్రవారం పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రజల్లో భయాందోళనలు కలిగించే చర్యలకు పాల్పడవద్దని, శాంతిభద్రతలకు భంగం కలిగించే కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. చట్టాన్ని గౌరవిస్తూ ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు సహకరించాలని పోలీసులు సూచించారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ఎస్ఐ జి. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు

## సాగునీటి ప్రాజెక్టుల భూ సేకరణ నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి

- రెవెన్యూ- ఇరిగేషన్ శాఖల సమన్వయంతో ప్రాజెక్టులు వేగవంతం
- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**నాగర్ కర్నూల్ మే 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో కొనసాగుతున్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియను ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులను ఆదేశించారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంతో పాటు జిల్లాలో అమలవుతున్న ఇతర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు, ప్రాజెక్టుల ఇంజినీర్లు, అదనపు కలెక్టర్ అమరేందర్ తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతి ప్రాజెక్టు వారీగా వివరాలు ఆరా తీశారు. ఏ ప్రాజెక్టుకు ఎంత భూమి అవసరం, ఇప్పటివరకు ఎంత భూమి సేకరించబడింది, ఇంకా ఎంత భూమి సేకరించాల్సి ఉంది అనే అంశాలపై పూర్తి గణాంకాలతో నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణలో జరుగుతున్న ఆలస్యానికి గల కారణాలు, రైతుల అభ్యంతరాలు, కోర్టు కేసులు, పరిహారం చెల్లింపుల స్థితి వంటి అంశాలను కూడా సమగ్రంగా పరిశీలించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా పనులు వేగవంతం చేయాలని, భూ సేకరణ అనేది ఏ ప్రాజెక్టు పురోగతికైనా కీలకమైన దశ అని, భూ సేకరణ దశలో చిన్నపాటి ఆలస్యం జరిగినా మొత్తం ప్రాజెక్టు పనులపై ప్రభావం పడే అవకాశం ఉందని కలెక్టర్ సూచించారు. అందుకే ప్రతి మండల స్థాయిలో ప్రత్యేక సమన్వయ బృందాలను ఏర్పాటు చేసి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని కలెక్టర్ ఆర్డీవో లకు సూచించారు. రైతులతో సానుకూల చర్చల ద్వారా భూ సేకరణను వేగవంతం చేయాలని, వారికి చట్టప్రకారం న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ప్రాజెక్టుల పురోగతిని మరింత వేగవంతం చేయడానికి రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయం అత్యంత అవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి వారం పురోగతి నివేదికలు సమర్పించాలని, పెండింగ్ సమస్యలను స్థాయివారీగా సమీక్షించి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే జిల్లాలో వేలాది ఎకరాల భూమికి సాగునీరు అందుబాటులోకి వచ్చి వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖల ఎస్సీలు పార్థసారథి, సత్యనారాయణ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణ, ఆర్డీవోలు సురేష్ బాబు , జనార్దన్ రెడ్డి, యాదగిరి బన్సీలాల్ తాహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

